# ఇక్కడ పతనం ఆ స్థాయిలో ఉండదు



అంతర్జాతీయంగా బంగారం ధరలు తగ్గినా ఇండియాలో ఆ మేరకు ధరలు తగ్గే అవకాశం లేదంటున్నారు రిద్దిసిద్ధీ బులియన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వీరాజ్ కొఠారి. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 1,450 డాలర్లకు అంటే దేశీయంగా పదిగ్రాముల బంగారం ధర రూ.28,000 వరకు వచ్చే అవకాశముందని, ఆ తర్వాత నుంచి తిరిగి కోలుకోవచ్చంటున్నారు. ప్రస్తుతం రూ.55గా ఉన్న డాలరు విలువ రానున్న కాలంలో రూ.60కి వెళుతుందన్న అంచనాలు ఉండటంతో అంతర్జాతీయంగా తగ్గినా ఆ మేరకు ఇక్కడ పతనం ఉండదంటున్నారు. ప్రభుత్వం బంగారం దిగుమతుల కట్టడికి సుంకాలను పెంచుతున్నప్పటికీ ఈ పరిమాణం 1,000 టన్నులకు చేరుకోవచ్చంటున్నారు.